450) బౌళి

ప॥ ఎట్టైనా గావకపోదు యే నెంత సేసినాను । యిట్టే నీకు శరణంటి నిదియే తెరగు ॥

చ॥ చేకొని మొక్కగాను చేతులు గోయగరాదు । ఆకడ దప్పుకుదగినాజ్ఞ మానరాదు ।
కైకొని యపరాధాలే కావించితి నెన్నైనా । యీాకడ నీశరణంటి నికనో తెరగు ॥

చ॥ చిక్కి దైన్యపడగాను చెలగి ఖండించరాదు । చక్కగా నాద్రోహాలు సైరించరాదు ।
అక్కడ జూచిన శరణాగతబిరుదు నీకు । యిక్కడ నీశరణంటి నికనో తెరగు ॥

చ॥ సేవసేయుచుండగాను జీతము మానుపరాదు । యీావీధి నాస దోపితే నిందుకోరాదు ।
దేవుడ నిన్ను గొలిచి తెగి కర్మాలుడిగితి । యీావల శ్రీవేంకటేశ ఇకనో తెరగు ॥